ప్రజాశక్తి

మంగళవారం 30 ఏప్రిల్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

బరిలో 284 మంది

- గుంటూరు జిల్లాలో 162 మంది
- పల్నాడు జిల్లాలో 122 మంది పోటీ
- ఉపసంహరణ 27 మంది మాత్రమే
- ముగిసిన నామినేషన్ల ఘట్టం
- నేటి నుంచి ప్రచారం ఉధృతం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వచ్చేనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు గుంటూరు, పల్నాడు జిల్లాలో 284 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. సోమవారం సాయంత్రం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం గుంటూరు జిల్లాలో 162మంది, పల్నాడు జిల్లాలో 122 మంది పోటీ చేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. రెండు పార్లమెంటు స్థానాలు, 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 311మంది నామినేషన్లను అధికారులు ఈనెల 26న ఆమోదించగా వీరిలో సోమవారం 27మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ వివాదాలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిసింది.

అత్యధికంగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి 40 మంది పోటీ చేస్తుండగా ఆ తరువాత గుంటూరు లోక్‌సభకు 30మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అత్యల్పంగా తాడికొండ నియోజకవర్గానికి 10 మంది అభ్యర్థులే పోటీలోఉన్నారు. గుంటూరు పార్లమెంటు స్థానానికి 34 మంది నామినేషన్లు దాఖలు చేయగా నలుగురు ఉపసంహరించుకున్నారు. 30 మంది పోటీలో

▶ 2లో



గుంటూరులో అభ్యర్థులతో మాట్లాడుతున్న ఆర్‌ఒ

ఉపసంహరణ తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థులు

నియోజకవర్గం	నామినేషన్లు	ఉపసంహరణ	పోటీలో ఉన్నవారు
గుంటూరు లోకసభ	34	4	30
తాడికొండ	10	0	10
మంగళగిరి	42	2	40
పొన్నూరు	14	0	14
తెనాలి	14	1	13
ప్రత్తిపాడు	13	0	13
గుంటూరుపశ్చిమ	31	3	28
గుంటూరు తూర్పు	17	3	14
నర్సరావుపేట లోక్‌సభ	19	4	15
పెదకూరపాడు	11	0	11
చిలకలూరిపేట	26	1	25
నర్సరావుపేట	16	2	14
సత్తెనపల్లి	20	5	15
వినుకొండ	16	2	14
గురజాల	13	0	13
మాచర్ల	15	0	15
మొత్తం	311	27	284

లబ్ధిదార్ల ఖాతాల్లో సామాజిక పింఛన్లు

కదల్లేని వారికి ఇళ్లవద్దనే పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సామాజిక పింఛన్లను మే, జూన్ నెలలో డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) తో పాటు, ఇంటింటికి పంపిణీ కూడా చేస్తారని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సోమవారం తెలిపారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో జమతోపాటు కదల్లేని వారికి ఇంటికి వచ్చే పింఛను ఇస్తారని చెప్పారు. జిల్లాలోని మొత్తం 2,81,235 మంది లబ్ధిదార్లున్నారని, 2,10,007 మందికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో పింఛను జమ చేస్తామని, 71,228 మందిలో వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో

▶ 2లో

టిడిపి హామీలను ప్రజలు నమ్మరు

రుణమాఫీ పేరుతో రైతులకు మోసం - పొన్నూరు ఎన్నికల సభలో సిఎం జగన్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి/పొన్నూరు

ఎన్నికల ఇచ్చిన హామీలను విస్మరించి మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మరోసారి ఇచ్చే హామీలను ప్రజలు విశ్వసించరని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. పొన్నూరులో సోమవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. పేదల కోసం ఎన్నో పథకాలు అమలు చేసి పరిపాలన వ్యవస్థను ప్రజల ముగింటకు తెచ్చిన తనను బచ్చాతో పోల్చిన చంద్రబాబు నాయుడు సిఎంగా ప్రజలకు చేసిన మేలు ఏమిటో చెప్పుకోవడానికి ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. తాను రాష్ట్రంలో 50 శాతం సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు ఇస్తే చంద్రబాబు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. 2014లో రైతుల రుణాలను మాఫీచేస్తానని తొలి సంతకం చేసి ఐదేళ్లు గడిచినా రుణమాఫీ చేయకుండా మోసం చేయలేదా అని ప్రశ్నించారు. పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తామని మహిళలను అన్యాయం చేశారన్నారు. పేదలకు మూడు సెంట్లు స్థలం, పక్కా గృహ నిర్మాణం చేస్తామని, అన్ని నగరాల్లో హైటెక్ సిటీ నిర్మాణం చేస్తామని మాయమాటలు చెప్పి అమలు చేయకుండా నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. 2014లో మాదిరిగానే మళ్లీ 2024లో టిడిపి, బిజెపి, జనసేన ముగ్గురూ జతకట్టి ప్రజలను మోసం చేయడానికి ముందుకొస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మంచి జరగాలంటే బిజెపి, టిడిపి, జనసేన కూటమిని ఓడించాలని, వైసిపిని గెలిపించాలని కోరారు. ఎన్‌డిఎ కూటమి ఏర్పడి సూపర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ అనేక హామీలు

▶ 2లో



పొన్నూరులో జరిగిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



మాట్లాడుతున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, వేదికపై కాంగ్రెస్ అభ్యర్థి చుక్కా చంద్రపాల్

ఇండియా వేదిక, సిపిఎం ప్రణాళికలతోనే దేశాభివృద్ధి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఇండియా వేదిక, సిపిఎం ప్రణాళికలతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన సిపిఎం సత్తెనపల్లి నియోజకవర్గం విస్తృత సమావేశం జిల్లా కమిటీ సభ్యులు జి.బాలకృష్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని, దానితో జతకట్టిన టిడిపి, జనసేనను ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని, ధరలను నియంత్రించాలని, పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని, లేబర్ కోడ్‌లను రద్దు కేయాలని, ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని నిలిపేయాలని కోరారు. ఇసుక, గనులు

▶ 2లో

అంకెల గారడిలా వైసిపి మేనిఫెస్టో

డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న అరవిందబాబు

మేనిఫెస్టోన్ ఒక బైబిల్, ఖురాన్, భగవద్గీత అని, 99 శాతం హామీలు అమలు చేశామని చెబుతూ పవిత్ర గ్రంథాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవమానించారని టిడిపి-జనసేన-బిజెపి కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. వైసిపి మేనిఫెస్టో ఒక భోగస్,అంతా అంకెల గారడి మాత్రమేనని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే అంగన్వాడీ కార్యకర్తలు, హోంగార్డులకు జీతాలు పెంచుతామని,మెగా డిఎస్సీ ప్రకటిస్తామన్నారు. రూ.14 లక్షల కోట్లు అప్పు తెచ్చి సైకో జగన్ చేతులెత్తేశారని ఆరోపించారు.



కనుమరుగు కానున్న వైసిపి

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వైసిపి కనుమరుగు కావడం ఖాయమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్మాలపాటి మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అవసరమని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య దేశంలో ఎక్కడా లేని విధంగా పెరిగిందన్నారు. ఒక్క జాబ్ క్యాలండర్ కూడా ఇవ్వలేదని, కనీసం పోలీసు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలోకి వచ్చిన పెట్టుబడిదారుల వద్ద కమీషన్లు వసూలు చేసుకోవడమే పనిగా పెట్టుకున్నారని, దీంతో పెట్టుబడిదారులు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనా ర్ధన్ బాబు, సీనియర్ నాయకులు వేములపల్లి నర్సయ్య, రంగారావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, మైనారిటీ నాయకులు రఫి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో గల్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



చంద్రబాబు హామీలు ఇస్తే అమలు చేస్తారన్న నమ్మకం ప్రజల్లో ఎంతో ఉందని టిడిపి గుంటూరు పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి తెలిపారు. టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభా కర్‌తో కలసి గుంటూరులోని పలు ప్రాంతాల్లో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 37వ డివిజన్ లోని రామన్నపేట, కొరిటెపాడు, 43వ వార్డులో కళ్యాణి రోడ్, విద్యా నగర్ 0 వ లైన్, 19వ డివిజన్ నల్లచెరువు లో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.39వ వార్డు తుఫాన్ నగర్ చెందిన టీడీపీ 26వ బూత్ ఇంచార్జి రావినూతల ప్రభుదాస్ ఆధ్వర్యంలో 60మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు.

ఎంపి శ్రీకృష్ణదేవరాయలు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - నరసరావుపేట



ఎన్‌డిఎ తరుపున నరస రావుపేట ఎంపీ స్థానం టిడిపి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు పుట్టినరోజు వేడుకలు స్థానికి టిడిపి జిల్లా కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. శ్రీకృష్ణదేవరాయలుకు శుభాకాంక్షలు తెలిపారు. **విజయపురి సౌత్:** మాచర్లలో ఆ పార్టీ ఎస్టీ సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షులు సాతులూరి కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

జిజిహెచ్‌లో ఎలక్ట్రో కన్వల్సిన్ థెరపీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



మానసికంగా బాధ పడే రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో షాక్ ట్రీట్ మెంట్‌ను ఆధునిక పరి కరాలతో అందుబాటు లోకి తీసుకుని వచ్చామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. సోమవారం మానసిక వైద్య విభాగం వార్డులో ఈసిటి లో పది లక్షల వ్యయంతో ఆధునిక పరికరాల గదిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మానసిక వ్యాధితో బాధపడే రోగులను పొదిల ప్రసాద్ బ్లాక్ ఈ సి టి రూమ్ తీసుకుని వెళ్లాలంటే రోగులు, వారి సహాయకులతో పాటు వైద్యులు వైద్య సిబ్బంది అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేసారు. ఒక్కోక్కసారి మానసిక రోగులు వార్డు నుంచి ఈసిటి తీసుకుని వెళ్లే క్రమంలో పారి పోవడం.. మొండికేయడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని ఆయన చెప్పారు. పారిపోయే రోగులను తిరిగి పట్టుకోవడం వంటి సంఘటనలతో అనేక రకాలుగా సిబ్బంది అవస్థలు పడ్డారని ఆయన చెప్పారు. ఈ పరిస్థితులను గమనించి మానసిక వార్డు లోనే ఈసిటి గది ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అందులో భాగంగా శ్రీనివాస్, రాంబాబు, శోభన్ బాబు దాతల సహకారంతో ఈసిటి గదికి అవసరమైన పరికరాలు ఆపరేషన్ థియేటర్ టేబుల్ , బాయిల్స్ ఆపరేటర్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. . కార్యక్రమంలో మానసిక వైద్య విభాగం హెచ్‌ఒడి డాక్టర్ నీలి ఉమాజ్యోతి, మత్తు విభాగం హెచ్‌ఒడి డాక్టర్ పోలయ్య పాల్గొన్నారు.

మల్లిక స్పెయిన్ డైరెక్టర్ డాక్టర్ నరేష్‌బాబుకు వైట్‌క్లౌడ్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ నరేష్‌బాబు

సీనియర్ స్పెయిన్ సర్జన్, మల్లిక స్పెయిన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జె.నరేష్‌బాబు స్కోలియోసిస్ రీసెర్చ్ సొసైటీ ప్రతిష్టాత్మక థామస్ వైట్‌క్లౌడ్ అవార్డు అందుకున్నారు. కాలిఫోర్నియాలో జరిగిన 31వ స్కోలియోసిస్ రీసెర్చ్ సొసైటీ ఐఎంఎస్‌టి కాన్ఫరెన్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా సమర్పించిన 1500 పేపర్లలో వంద పోడియం ప్రదర్శనకు ఎంపిక కాగా, 15 వైట్‌క్లౌడ్ అవార్డుకు ఎంపికయ్యాయి. ఈ అవార్డుకు ఎంపికైన రెండో భారతీయ సంస్థ మల్లికా స్పెయిన్ అని డాక్టర్ నరేష్‌బాబు తెలిపారు. డాక్టర్ నరేష్‌బాబు పరిశోధన మొదటి స్థానంలో నిలిచింది.డాక్టర్ నరేష్ తన అధ్యయనంలో తరచుగా మెడలో స్పాండిలైటిస్ లక్షణాలు ఉన్నప్పటికీ ఎంఆర్ఐలో ఎటువంటి ఒత్తిడి లేకుండా ఉండటం గమనించారు. అటువంటి 15 మంది రోగులపై దృష్టి సారించి, వీరు పడుకొని ఉన్నప్పుడు తీసిన ఎంఆర్ఐతో పాటు, వినూత్న పద్ధతిలో కూర్చొని ఉన్నప్పుడు, మెడ ముందుకు, వెనకకు వంచి ఉన్నప్పుడు ఎంఆర్ఐ పరీక్ష నిర్వహించారు. ఈ విధానం ద్వారా రోగి తల బరువు, కదలికల ప్రభావం మెడలోని నరాలపై ఏమేరకు అదనపు ఒత్తిడిని కలిగిస్తుందో పరిశీలించారు. అనూహ్యంగా వీరందరిలో కూర్చుకొని ఎంఆర్ఐ స్కాన్ చేసినప్పుడు నరాలపై తీవ్రమైన ఒత్తిడి కలగడం గుర్తించారు. ఈ విషయాలను డాక్టర్ నరేష్ ప్రపంచంలోనే మొదటిసారి కనుకొన్నారు. మల్లికా స్పెయిన్ సెం టర్‌లో అందుబాటులోకి వచ్చిన డైనమిక్ ఎంఆర్ఐ ద్వారా నిలబడి, కూర్చొని, వంగి, కదలికలలో కూడా ఎంఆర్ఐ నిర్వహించే సౌలభ్యం ఉందని డాక్టర్ నరేష్ తెలిపారు.

అనువైన స్థలంలో కూరగాయల మార్కెట్ నిర్మిస్తాం

ప్రజాశక్తి-మంగళగిరి : అనువైన స్థలాన్ని చూసి మంగళగిరిలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూరగాయల మార్కెట్ నిర్మాణం చేస్తామని నారా బ్రాహ్మణి అన్నారు. సోమ వారం రాత్రి మంగళగిరి పట్టణం లోని కాళీమాత ఆలయం దగ్గర గల కూరగాయల మార్కెట్ సందర్శించి, కూరగాయల మార్కెట్లో కూర గాయలు విక్రయిస్తున్న వారిని అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాత కూరగాయల మార్కెట్ స్థలంలోనే అధునాతన మార్కెట్ నిర్మాణం చేయాలని వారు విన్నవించారు.

ఇండియా వేదిక, సిపిఎం ప్రణాళికలతోనే దేశాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ భూముల కేటాయింపుల్లో అవినీతికి అడ్డుకట్ట వేయాలని, నిర్మాణ వ్యయం రూ.ఆరు లక్షలకు పెంచాలని కోరారు. అటవీ హక్కుల చట్టం 1/ 70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిరక్షణ, సహకార రంగం పటిష్టత చేయాలని అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచకూడదని, ట్రూ అప్ చార్జీలు రద్దుచేయాలి, మహిళలు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలపై అత్యాచారాలు, దాడులు అరికట్టాలన్నారు. మద్యపానం పై నియంత్రణ చేయాలి, ప్రజాస్వామిక హక్కులు పరిరక్షించాలని అన్నారు. ఈ అంశాలు తమ మేనిఫెస్టోలో పొందుపర్చినట్లు వివరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ ఇండియా వేదిక కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజధాని నిర్మాణానికి నిధులు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మబోదని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు ఇస్తుందని చెప్పారు. రూ.2 లక్షల రైతుల రుణాలను మాఫీ చేస్తుందని, రుణ విముక్తి కమిషన్ ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పేద మహిళలకు సంవత్సరానికి రూ.లక్ష ఇస్తుందని అన్నారు. బిజెపి రద్దు చేసిన కార్మిక చట్టాలను అన్నింటిని పునరుద్ధరిస్తుందని అన్నారు. సంవత్సరానికి 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను భర్తీ చేస్తుందని, అందులో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేస్తుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తుందనిన్నారు. వ్యవసాయ పనిముట్లపై జిఎస్టిని ఎత్తివేస్తుందని అన్నారు. ఇండియా వేదిక తరుపున సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చుక్కా చంద్రపాల్ మాట్లాడుతూ అందరం సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు సాధిద్దామన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, పి.మహేష్, ఆర్.పూర్ణచంద్రరావు, జి.పిచ్చారావు, మేరమ్మ, షేక్ మస్తాన్‌వలి, జి.రజని, కె.సాంబశివరావు, కె.నాగేశ్వరరావు, పి.ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.ఆనందరావు, జె.శేఖర్, షేక్ రెడ్డిగూడెం ఆరీఫ్, అంజయ్యా, గౌతం, విజయ్ పాల్గొన్నారు.

బరిలో 284 మంది

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. నర్సరావుపేట పార్లమెంటు స్థానానికి 19 మంది నామినేషన్లు దాఖలుచేయగా నలుగురు ఉపసంహరించుకోవడంతో 15 మంది పోటీలో ఉన్నారు. ఈనెల18న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ దాదాపు 12 రోజులపాటు కొనసాగింది. మొత్తంగా నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు అధికారులు నమూనా బ్యాలెట్‌ను నిర్ధారించారు. ఏ అభ్యర్థి పేరు సీరియల్ నంబరులో ఎక్కడ ఉందో తెలుసుకునేలా నమూనా బ్యాలెట్‌ను అభ్యర్థులకు అందచేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. మంగళగిరిలో నవతరం పార్టీ అభ్యర్థి రావు సుబ్రహ్మణ్యంకు గాజు గ్లాసుగుర్తు కేటాయింపు కలకలం రేపింది. జనసేన గుర్తు నవతరం పార్టీకి దక్కడం టిడిపి నేతలకు కొంత కలవరపాటుకు గురి చేసింది. మొత్తంగా నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉపసంహరణలు చాలా తక్కువ సంఖ్యలోనే ఉన్నాయి. ఇదిలా ఉండగా నామినేషన్ల పర్వం ముగియడంతో అభ్యర్థులు ప్రచారంపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రచారం పూర్తి చేయడానికి కేవలం 12 రోజులు మాత్రమే ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు.

లబ్ధిదార్ల ఖాతాల్లో సామాజిక పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

బాధపడుతున్నవారు, వివిధ ఆరోగ్య కారణాలతో మంచానికే పరిమితమైన వారు, వీల్ చైర్స్‌లో ఉన్నవారు, సైనిక పింఛను పొందేవారు, వితంతువులకు ఇంటి వద్దనే ఫింఛన్ సొమ్ము అందజేస్తామని వివరించారు. లబ్ధిదారులు ఎవరు పింఛన్ కోసం గ్రామ/వార్డు సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఎవరికి ఏ విధంగా పింఛన్ పంపిణీ చేయాలనే అంశంపై సచివాలయాలకు స్పష్టమైన ఆదేశాలున్నాయన్నారు. పంచాయతీ, వార్డు సెక్రటరీలు బ్యాంకుల నుంచి పింఛన్ సొమ్ము మంగళవారం డ్రా చేసుకుని బుధవారం పంపిణీ చేస్తారన్నారు. ఎవరికైనా సొమ్ము బ్యాంకులో జమవ్వకుంటే వారి వివరాలు సేకరించి, 3వ తేదీలోపు ఇంటికే వచ్చి ఇస్తారన్నారు.

1 నుండి పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

పింఛన్ల కోసం సచివాలయాలకు వచ్చే అవసరం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇంటి వద్దకే వచ్చి అందిస్తామని గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మే, జూన్ నెలల సామాజిక భద్రతా పింఛన్లను బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని, కొందరికి ఇంటి వద్ద అందించాలని మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. గుంటూరు నగరంలోని 75 శాతం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు పింఛను జమ చేస్తామన్నారు. మిగిలిన వారికి బిఎల్ఓ విధులు లేని సచివాలయ కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఎఎన్ఎంల ద్వారా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తారని తెలిపారు. మే 1వ తేదీ నుండి 5 వ తేదీలోపు పంపిణీ పూర్తి చేసేలా నోడల్ అధికారులు, అడ్మిన్ కార్యదర్శులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పింఛను నగదు బ్యాంక్ నుండి తెచ్చేప్పుడు, పంపిణీ చేసే సమయంలో తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రం దగ్గర పెట్టుకోవాలని సూచించారు.

టిడిపి హామీలను ప్రజలు నమ్మరు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తూ ప్రజలను మళ్లీ మోసగించాలని చూస్తున్నాయని విమర్శించారు. తాము ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలు అమలుచేశామని, ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను చేర్చామని వివరించారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. అవినీతి రహితంగా తమ పరిపాలన సాగిందని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు దోచుకున్నాయని విమర్శించారు. చంద్రబాబు ఏళ్ల పరిపాలనలో చెప్పుకోదగ్గ పథకం ఒక్కటైనా ఉందా? అని ప్రశ్నించారు. అమలుకు వీలుకాని హామీలతో చంద్రబాబు ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. చంద్రబాబుని అధికారంలోకి తీసుకురావడానికి కొన్ని శక్తులు పని చేస్తున్నాయన్నారు. ప్రజలకు మేలు చేసేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలు ఆ శక్తులకు నచ్చడం లేదని దుయ్యబట్టారు. అనంతరం గుంటూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, పొన్నూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణను సిఎం జగన్ ప్రజలకు పరిచయం చేసి ఎన్నికల్లో వారిని గెలిపించాలని కోరారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి విడదల రజిని, గుంటూరు తూర్పు అభ్యర్థి నూరి ఫాతిమా, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ రూత్ రాణి, షేక్ షఫాయితుల్లా, షేక్ నాజర్ పాల్గొన్నారు.

వాడవాడలా మే డే వేడుకలు నిర్వహించాలి: సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో వాడవాడలా మేడే వేడుకలు నిర్వహించాలని సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సత్య నారాయణ, కె.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. మేడే కార్యక్రమాల ఏర్పాట్లపై సోమవారం స్థానిక బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల రక్తతర్పణతో సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తుందని, 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చారని విమర్శించారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కును తెగనమ్మటానికి చూస్తుందన్నారు. హక్కుల రక్షణకు దీక్షా దినంగా మేడేను నిర్వహించుకోవాలని కోరారు. సమావేశంలో సిఐటియు తూర్పు కమిటీ అధ్యక్షులు టి.రాధ, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.కె.మస్తాన్‌వలి, భవన నిర్మాణ కార్మిక సంఘం తూర్పు, పశ్చిమ కమిటీల అధ్యక్షులు పి.దీవెనరావు, డి.కోటేశ్వరరావు, బాషా,సీతారామయ్య, జిలానీ పాల్గొన్నారు.

మేడే వేడుకలకు అనుమతి ఇవ్వండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మేడే వేడుకలకు అనుమతి ఇవ్వాలని సిఐటియు నాయకులు ఎన్నికల అధికారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు. మే 13 న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధం లేకూడా ఎలాంటి నిబంధనలు పెట్టకుండా అనుమతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు నాయకులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ కు వినతిపత్రం అందజేశారు.



వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకుల

కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు, సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, పట్టణ నాయకులు కట్టా శివ దుర్గారావు, మస్తాన్ వలి పాల్గొన్నారు.

'బిసిల అభ్యున్నతికి పాటుపడ్డ జగన్'

ప్రజాశక్తి - క్రోసూరు

రాష్ట్ర వ్యాప్తం పర్యటనలో భాగంగా బీసీ నాయకులు సోమవారం క్రోసూరుకు వచ్చారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావుతో కలిసి బిసి జెఎసి అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు యాదవ్, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండెపూడి పురుషోత్తం, వడ్డెర పరిరక్షణ సమితి ఛైర్మన్ దేవళ్ల వెంకట్, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణ ముదిరాజ్ విలేకర్లతో మాట్లాడారు. బిసిల అభ్యున్నతికి జగన్ ఎంతో పాటుపడ్డారని, వైసిపికి ఓటేసి ఆయన రుణం తీర్చుకోవాలని కోరారు.



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	90,353
మిర్చి ఎగుమతి	:	79,660
మిర్చి నిల్వ	:	53,394

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 17,000
నెం.5	9,000 - 14,500
273	10,000 - 14,500
341	9,500 - 16,500
4884	10,000 - 15,000
	నాన్ ఎసి
తేజ	8,000 - 20,500
బడిగి	9,500 -15,000
దేవనూరు డీలక్స్	8,500 -15,000
తాలుకాయలు	5,000 - 11,500

3 నుండి హోమ్ ఓటింగ్ విజయవంతం చేయాలి

రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి

ప్రజాశక్తి -పొన్నూరు

మే 3వ తేదీ నుండి హోమ్ ఓటింగ్ ప్రారంభమవుతుందని, దానిని విజయవంతం చేయాలని పొన్నూరు రిటర్నింగ్ అధికారి లక్ష్మీ కుమారి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సిబ్బంది, పిఓ, ఎపిఓలు, ఎన్నికల పరిశీలకులు అప్రమత్తంగా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఆర్ఓ సూర్యనారాయణ సింగ్, పెదకాకాని, చేబ్రోలు తహశీల్దార్ రత్నం, రమాదేవి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఫణి కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు పాల్గొన్నారు.

బెజగం రవికుమార్ కి భారత పౌరాణిక నట సేవా పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

హైదరాబాద్ లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభ కళా సుబ్బారావు వేదికపై నందీశ్వరా అకాడమీ, లిటిల్ ఛాంప్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది, శ్రీరామ నవమి పురస్కారాల ప్రధానోత్సవంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో వివిధ రంగాలలో నైపుణ్యం కనపరచిన వారికి సంస్థ జాతీయ పురస్కారాలను ప్రధానం చేసింది. సత్తెనపల్లి, పల్నాడు జిల్లాకు చెందిన వర్ధమాన, పౌరాణిక కళా కారుడు బెజగం రవి కుమార్ కి 'భారత పౌరాణిక నట సేవ' జాతీయ పురస్కారము ప్రదానం చేశారు.



పురస్కార గ్రహీత రవి కుమార్ కి శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, తెలుగు తల్లి విగ్రహం ప్రదానం చేశారు. భవిష్యత్తులో రవికుమార్ మరిన్ని పౌరాణిక పాత్రలను, సాంఘిక పాత్రలను ధరించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులను రంజింప చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత రవికుమార్ ని సత్తెనపల్లి పట్టణంలో వివిధ కళా సంస్థల అధినేతలు, కార్యదర్శులు అభినందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

జగన్ పాలనలోనే సామాజిక న్యాయం

ఎన్నికల ప్రచారంలో నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గతంలో సామాజిక న్యాయం అన్న పదాన్ని విన్నామే కానీ ఎవ్వరూ ఆచరించి చూపలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయాన్ని ఆచరించి చూపారని నరసరావుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని సోమవారం విద్యా నగర్, బీసీల కాలనీ, బాలయ్య నగర్ ప్రాంతాలలో డాక్టర్ గోపిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని సామాజిక న్యాయంలో భాగంగా బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దపీట వేశారన్నారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జెడ్పీ చైర్మన్లు, కార్పొరేషన్ మేయర్లు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఇలా అన్నింటిలో బీసీలకు స్థానం కల్పించారని తెలిపారు. బీసీలు బ్యాక్ వర్డ్ క్లాస్ కాదని బ్యాక్ బోన్ అని నిరూపించిన నేత జగన్ అన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయ ద్వారం తెరిచే బాధ్యత యాదవులకేనని గతంలో చంద్రబాబు దీనిని తీసివేసే ప్రయత్నం చేస్తే యాదవులకు శాశ్వత జీఓ ఇచ్చారన్నారు. బీసీ నేత అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారిని లోక్ సభకు పంపితే బీసీలకు మేలు చేసినట్లు అవుతుందనే ఉద్దేశంతోనే జగన్ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ కు అవకాశం కల్పించారన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

హామీలను నెరవేర్చలేని టిడిపి

చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బ్యాంకులో కుదవ పెట్టిన బంగారు నగలను విడిపిస్తామని, డ్వాక్రా, వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని, చివరికి ఆ మేనిఫెస్టోనే వెబ్ సైట్ నుంచి తొలగించిన ఘనత వారికే దక్కిందన్నారు. బీసీ మొత్తం వైసిపికి అండగా నిలవాలని ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అబద్ధాల పునాదులపై బాబు గాలిమేడలు

నిజాలు నిర్భయంగా చెప్పే జగన్‌కే ఆదరణ : 30వ డివిజన్‌లో విడదల రజిని ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అబద్ధాల పునాదులపై గాలిమేడలు కట్టడం చంద్రబాబునాయుడికి వెన్నతోపెట్టిన విద్య అని మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు 30వ డివిజన్ ఏటి అగ్రహారంలో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, సాయంత్రం నుంచి రాత్రివరకు ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే గుంటూరును అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఒట్టి కోసం అలవి కాని వాగ్దానాలు చేయకూడదు, నిజాలు నిర్భయంగా చెప్పి, కచ్చితంగా తాను ఏది చేయగలడో అది మాత్రమే మేనిఫెస్టోలో పెట్టిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని చెప్పారు. అధికారం కోసం చంద్రబాబు ఎన్ని అబద్ధాలైనా ఆడతారని ధ్వజమెత్తారు. చంద్రబాబు ఎన్ని పార్టీలతో కలిసి ఎన్నికలకు వచ్చినప్పటికీ సిద్ధపడతారని దుయ్యబట్టారు. ఎన్ని కుట్రలకైనా పాల్పడతారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారతారని నిప్పులు చెరిగారు. ఆదివారం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ "జగన్.. రేపు నిన్ను చంపితే ఏమవుతుంది?" అంటూ అత్యంత అహంకారంతో, వ్యవస్థలంటే గౌరవాన్ని కోల్పోయి మాట్లాడారని ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు వ్యాఖ్యలు ఆతని బరితెగింపు చర్యలకు అద్దంపడుతోందన్నారు. సీఎం జగన్‌పై విజయవాడలో దాడి జరిగినప్పుడు కూడా ముందు రోజు చంద్రబాబు తాడికొండ సభలో జగన్ ఉద్దేశిస్తూ 'ఆ దున్నపోతుని మనిషికి ఒక రాయి తీసుకుని కొట్టండి' అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారని, ఆ తర్వాతే దాడి జరిగిందని ధ్వజమెత్తారు. మంత్రి రజిని ఉదయం ఏటి అగ్రహారం 12వ లైను నుంచి 8వ లైను వరకు, శ్రీరామ్ నగర్‌లో మూడు లైన్లలో పర్యటించారు. సాయంత్రం తిరిగి అదే డివిజన్‌లో ఏటి అగ్రహారం 14వ లైను నుంచి 20వ లైను వరకు, హనుమాన్ నగర్ 1వ లైను నుంచి ఏడవ లైను వరకు పర్యటించారు. పర్యటనలో ప్రజలు నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 30వ డివిజన్ కార్పొరేటర్ ఆచాల వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వనజాక్షి, వెంకటరెడ్డి, కోటయ్య, లక్ష్మారెడ్డి, కాశీషా, నరేష్ సింగ్, అరవింద్, మల్లి, రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాయి, లింగేశ్వరరావు పాల్గొన్నారు.



ఏటి అగ్రహారంలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి రజని

నిండుకుండల్లాంటి చెరువులతో పచ్చని పల్నాడు సాధిస్తాం

బొల్లాపల్లి మండలంలో జీవీ ఆంజనేయులు, శ్రీకృష్ణదేవరాయలు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - వినుకొండ

దశాబ్దాల కరువు కష్టాలను తీర్చి నిండుకుండల్లాంటి చెరువులతో పచ్చని పల్నాడును సాధించి చూపిస్తామని, సుదీర్ఘకాలంగా కలగానే మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసి ప్రతిచేసు సాగునీరు, ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటిసరఫరా బాధ్యతగా తీసుకుంటామని జీవీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణ దేవరాయలు స్పష్టం చేశారు. సోమవారం బొల్లాపల్లి మండలంలో కూటమి అభ్యర్థులు జీవీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవ రాయలు విస్తృత ప్రచారం నిర్వహించారు. సోలాయపాలెం, గండిగనుమల, దోమలగుండం తండాలో ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. వారి వెంట మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఉన్నారు. లావు శ్రీకృష్ణదేవరాయలు వరికపూడిశెలను పూర్తిస్థాయిలో పూర్తి చేసి వినుకొండ ప్రజలకు సాగునీరు అందించాలని కోరారు. తెలుగుదేశం శ్రేణుల మధ్య ఆయన కేక్ కట్ చేశారు. లావు శ్రీకృష్ణదేవరాయలుకు జీవీ, మక్కెన, స్థానిక ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సూగాలీలు, లంబాడీ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ ఆంజనేయులు పల్నాడు వాటర్ గ్రిడ్ పూర్తి చేసి ఇంటింటికీ ప్రభుత్వ ఖర్చుతోనే కుళాయి కనెక్షన్ ఇచ్చి మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. ప్రతి పంచాయతీలో ఎస్టీలో కాలనీ ఏర్పాటు చేసి పేదలకు 2సెంట్ల స్థలం ఇస్తామన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లాకు పేదలను పలకరించడం కూడా ఇష్టం ఉండదని ఎస్సీ, ఎస్టీ, బీసీలంటే చులకనభావన అన్నారు. అందుకే అభివృద్ధి, సంక్షేమం అందించడంలోనూ తెలుగుదేశం హయాంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సోలాయపాలెం వస్తున్నప్పుడు చెరువును చూశానని, నీటి లేకుండా ఖాళీగా ఎండిపోయి ఉందన్నారు. ఈ చెరువును ఏమంటారని అడిగితే ఊర చెరువు అని చెప్పారు. ఆ చెరువులో నిండుగా నీళ్లు ఉంటే మన గ్రామం, మన కుటుంబాలు, జీవితాలు ఎలా ఉంటాయని ఒకసారి ఊహించుకోవాలని సూచించారు. నీళ్లు రావాలంటే, ఆ చెరువు నిండాలంటే, తండా వాసుల బతుకులు మారాలంటే వరికపూడిశెల ప్రాజెక్టు రావాల్సిందేనని అన్నారు. ప్రాజెక్టుకు కావాల్సిన అనుమతులన్నీ ఈ ఐదేళ్లలో తీసుకొచ్చినట్లు తెలిపారు. అయినా పనులు ఆగిపోవడానికి కారణం ప్రభుత్వం డబ్బు ఇవ్వక గుత్తేదారు ముందుకు రాకపోవడమేనని అన్నారు. లావు. కూట మి ప్రభుత్వంలో వచ్చే సంవత్సరం లోపల మోటార్లు బిగించి పైపులైన్లు వేసి ఈ ప్రాంత చెరువులను నింపే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రచారం లో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





తీర్పు-2024

జొన్నా రోడ్‌షోకు విశేష ఆదరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బిజెపిని, దానికి మద్దతు పలుకుతున్న తెలుగుదేశం, జనసేన పార్టీలను, వైసిపి పార్టీని రానున్న సార్వత్రిక ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని, సిపిఎం మంగళగిరి శాసనసభ అభ్యర్థి జొన్న శివశంకరరావు అన్నారు. సోమవారం ఎంటీఎంసీ పరిధిలోని మెల్లంపూడి గ్రామంలో ఇండియా బ్లాక్ కూటమి అభ్యర్థి జొన్న శివశంకరరావు, సిపిఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ, సిపిఎం, సిపిఐ శ్రేణులు రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల్లో సిపిఎం, సిపిఐ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ వామపక్ష పార్టీల కార్యకర్తలు కరపత్రాలు పంపిణీ చేశారు. దళితవాడలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం మంగళగిరి శాసనసభ అభ్యర్థి జొన్న శివశంకరరావు, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గం శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ దేశం నేడు ప్రమాదంలో ఉందని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజ్యాంగానికి ప్రమాదం ముంచుకు వచ్చిందని ఆయన అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నమ్మబలికిన నరేంద్ర మోడీ దేశాన్ని అప్పుల ఊబిలో ముంచారని ఆయన విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఈ పది సంవత్సరాల కాలంలో అనేకసార్లు పెంచారని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా ప్రజలపై భారాలు వేశారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం నరేంద్ర మోడీ చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని మోసం చేసిన నరేంద్ర మోడీని టిడిపి,జనసేన, వైసిపి పార్టీలు బలపరచడం సిగ్గుచేటు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ప్రజలు ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిపిఐ మంగళగిరి ఏరియా కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ దేశాన్ని అధోగతి పాలు చేసిన నరేంద్ర మోడీని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి సిపిఎం నాయకురాలు వంకాయలపాటి శివనాగరాణి, సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు బి ముత్యాలరావు, సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, సిపిఐ మంగళగిరి మండల నాయకులు జాలాది జాన్ బాబు, సిపిఐ తాడేపల్లి పట్టణ కార్యదర్శి తుడిమెళ్ళ వెంకటయ్య, సిపిఐ తాడేపల్లి మండల ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్, సిపిఎం మెల్లెంపూడి గ్రామ శాఖ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల జేమ్స్, కురగంటి ప్రభాకర్, ఆరుమళ్ళ నాగిరెడ్డి, ప్రజానాట్యమండలి కళాకారులు, సిపిఎం కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు



ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండియా బ్లాక్ వేదిక తరపున సిపిఎం, సిపిఐ అభ్యర్థులు జొన్నా, జంగాలను గెలిపించాలని కోరుతు మంగళగిరి పట్టణంలోని ఆంజనేయ కాలనీ, 27, 29 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకష్ణ, డి రామారావు, సిపిఎం పట్టణ నాయకులు గోలి దుర్గాప్రసాద్, కే ఏడుకొండలు, టి హేమ సుందర్ రావ్, షేక్ కాసిం వలి, యశ్వంత్, ఎస్ కోటేశ్వరరావు, ఈ విజయలక్ష్మి, ఎన్ వెంకటేశ్వరరావు, బి స్వామినాథ్, ఎం కిరణ్, కే ఆంజనేయ రెడ్డి, నికల్సన్, తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరిలో ప్రచారం



తాడేపల్లిలో ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి :ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులు జొన్నా, జంగాల విజయాన్ని కాంక్షిస్తూ తాడేపల్లి పట్టణంలోని యాదవపాలెంలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే గుర్తులతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొర్ల రమేష్, దర్శనపు విజయ్, కోట బాబూరావు, బిట్రా రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. కృష్ణనగర్‌లోని బాపనయ్యపేట, డోలాస్‌నగర్, ప్రభు నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు వేములు దుర్గారావు, డి.యేషయ్య, వి.శాస్త్రి, సిహెచ్.సుశీల, కె.రాజ్యం, తులసమ్మ పాల్గొన్నారు. ఉండవల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.రవి, వి.వెంకటేశ్వరరావు, యు.పార్థసారధి, పి.గాంధీ, కె.రామకృష్ణ, సైకం వెంకటనారాయణ, తిరుపాల్‌రెడ్డి, ఓలేటి రమేష్, కంచయ్య పాల్గొన్నారు.

బిజెపి, దాని మిత్రులను ఓడించండి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎన్నికల్లో మతోన్మాద బిజెపి దానికి మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన పార్టీలను, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపిని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎం.సూర్యారావు, పి.మురళీకృష్ణ, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. సిపిఎం విస్తృత సమావేశం సోమవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో నిర్వహించారు. సమావేశానికి వేముల దుర్గారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొదట, రెండో విడత ఎన్నికల్లో పోలింగ్ సరళి ఇండియా వేదికకు అనుకూలంగా ఉండటంతో ప్రధాని మోడీ అసహనానికి గురవుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే మత ప్రేరేపిత వ్యాఖ్యలు చేసి ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి రాకూడదని ప్రజలు భావిస్తున్నారన్నారు. మంగళగిరిలో ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లకు సుత్తి కొడవలి నక్షత్రం, కంకి కొడవలి గుర్తులపై ఓట్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టె కరుణాకరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం రామారావు

ఆటో కార్మికులకు ప్రభుత్వం అన్యాయం : సిఐటియు

ప్రజాశక్తి-తాడేపల్లి :ఆటో కార్మికులకు ప్రభుత్వం ఒక చేత్తో రూ.10 వేలు ఇస్తూ వివిధ జరిమానాల పేరుతో రూ.20 వేలు లాగేస్తుందని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు (సిఐటియు) నన్నపనేని శివాజీ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నులకపేట రామయ్యకాలనీ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ డీజిల్, గ్యాస్ ధరల పెంపు వల్ల ఆటో రవాణా భారమైపోయిందని చెప్పారు. పెరిగిన పెట్రో ఉత్పత్తులకు అనుగుణంగా ఛార్జీలు పెరగడంలేదని చెప్పారు. ఇటీవల కాలంలో పోలీసుల వేధింపులు అధికమయ్యాయని తెలిపారు. అనవసరంగా చలానాలు రాస్తూ ఆటో డ్రైవర్ల నుంచి వేలకు వేల రూపాయలు మింగేస్తున్నారని మండిపడ్డారు. యూనిఫాం లేకపోయినా కేసులు రాస్తున్నారని చెప్పారు. అద్దె ఆటోలు నడుపుతున్న డ్రైవర్లు కష్టపడినా ఫలితం ఉండటం లేదన్నారు. మంగళగిరిలో పోటీ చేస్తున్న ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావుకు సుత్తి కొడవలి నక్షత్రం, గుంటూరు ఎంపి సిపిఐ అభ్యర్థి జంగాల అయ్‌కుమార్‌కు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, రాజా రమేష్, ఇక్బాల్, ఎస్‌కె జానీ, వెంకటేశ్వరరావు, హుస్సేన్ పాల్గొన్నారు. అనంతరం ఎస్‌కె జానీ అధ్యక్షులుగా, పూర్ణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న ఎన్ శివాజి

గుంటూరు పార్లమెంట్ బరిలో 30 మంది

ప్రజాశక్తి-గుంటూరు :సాధారణ ఎన్నికల్లో భాగంగా గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 30 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత తుది జాబితాలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయించారు. వైసిపి నుండి కిలారి వెంకట రోశయ్య, టిడిపి నుండి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, బిఎస్‌పి తెనాలి ప్రకాష్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అంబటి చలమయ్య, మార్కిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(యునైటెడ్) అమర్తలూరి వెంకటేశ్వరరావు, నవోదయం పార్టీ ఈమని చంద్రశేఖర్‌రావు, జనసహాయక శక్తి ఉమర్‌బాషా షేక్, విడుతలై చిరుతైగల్ కచ్చి పార్టీ చల్లాపల్లి రతన్‌రాజు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జంగాల అజయ్‌కుమార్, తెలుగు రాజాధికార సమితి నుండి పఠాన్ ఖాజా, లోక్‌తంత్రిక్ జనతాదళ్ నుండి బూరగ రత్నం, ఆల్ పీపుల్స్ పార్టీ బొమ్మసాని ముత్యాలరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి మొహమ్మద్ ఖాజా మొఇనుద్దీన్ చిష్టిపాషా, ఇండియన్ లేబర్ పార్టీ(అంబేద్కర్ పూలే) రాయపూడి రాజేష్ విజయ్‌కుమార్, బెంగళూరు నవనిర్మాణ పార్టీ విష్ణురెడ్డి లంకిరెడ్డి, జాతీయ జనసేన పార్టీ శిఖా కొల్లి హేమగౌరీశంకర్, నవతరం పార్టీ శివారెడ్డి యెంద్రెడ్డి, జైభీంరావ్ భారత్ పార్టీ సముద్రాల చిన్న కోటయ్య, నవరంగ్ కంగ్రెస్ పార్టీ సయ్యద్ సైదా, జైభారత్ నేషనల్ పార్టీ హరి వెంకట సతీష్‌కుర్నాల, స్వతంత్ర అభ్యర్థులు అశోక్ అనంద్‌గాలి, కన్నెబోయిన వంశీకృష్ణ యాదవ్, గాయత్రి ఆదిపూడి, పిల్లి బాబురావు, మాదవరపు నాగరాజు, వంకాలయపాటి వెంకటశివరామాంజనేయులు, శివపార్వతి, శ్రీకృష్ణ అక్కిశెట్టి, షేక్.అస్లం అక్తర్, షేక్.ఖాజావలి పోటీలో ఉన్నారు.

సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే

గుంటూరు పశ్చిమలో 28 మంది పోటీ

ప్రజాశక్తి-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 28 మంది పోటీలు ఉన్నారని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మి తెలిపారు. నామినేషన్ల పరిశీలన తర్వాత ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్ల ను ఉపసంహరించుకున్నారన్నారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు అనంతరం తుది అభ్యర్థులు, పోలింగ్ ఏజంట్లతో గుర్తుల కేటాయింపు, ప్రవర్తనావళి, ఖర్చుల నమోదు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. నూనె పవన్ తేజ నాయుడు (ఇండిపెండెంట్), స్ఫూర్తి విడదల (ఇండిపెండెంట్), సైరాబాను (ఇండిపెండెంట్) తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని తెలిపారు. పోటీలు ఉన్న అభ్యర్థుల సమక్షంలోనే గుర్తులు కేటాయిస్తామని, ఒక గుర్తుని ఒక్కరికంటే అదనంగా అడిగినవారికి లాటరీ ద్వారా కేటాయించటం జరుగుతుందన్నారు. సమావేశంలో ఏఆర్‌ఓలు సీనారెడ్డి, సి.హెచ్ శ్రీనివాసరావు, సూపరిండెంట్ సాంబశివరావు, అభ్యర్థులు, పోలింగ్ ఏజంట్లు పాల్గొన్నారు.

గుంటూరు తూర్పు బరిలో 14 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-గుంటూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పరిశీలన తర్వాత ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 14 మంది అభ్యర్థులు తుది పోటీలో ఉన్నారు. వైసిపి నుండి నూరి ఫాతిమా, టిడిపి నుండి మహమ్మద్ నసీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నుండి షేక్.మస్తాన్‌వలి, బిఎస్‌పి నుండి గూడవల్లి మణికుమారి, ఇండియన్ ముస్లిం లీగ్ నుండి అల్తాఫ్ హుస్సేన్ షేక్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ఖాజా వెంకట రాఘవేంద్ర సంజీవరావు, నవోదయం పార్టీ నల్లక విజయరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి షేక్.అల్తాఫ్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ షేక్.అహ్మద్‌బాషా, అలాగే ఇండిపెండెంట్లు దుర్రే షహవర్ షేక్, డాక్టర్ వహీద్, షేక్.సిలార్, సయ్యద్ జావెద్, హరూన్ రషీద్ షేక్ పోటీలో ఉన్నారు. కాగా షేక్ ఆరిఫ్ (ఇండిపెండెంట్), షేక్ మహమ్మద్ రైయ్యనుల్లామాలిక్ లాల్ (ఇండిపెండెంట్), అమతపూడి కరుణకుమారి (ఇండిపెండెంట్)లు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారన్నారు. నామినేషన్ల ఉపసంహరణ సమయం అనంతరం తుది అభ్యర్థులు, ఎలక్షన్ ఏజంట్లతో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తుల కేటాయింపు, ప్రవర్తణావలి, ఖర్చుల నమోదు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆర్‌ఒ కీర్తి చేకూరి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

మంగళగిరి బరిలో 40మంది అభ్యర్థులు

రాష్ట్రంలోనే అత్యధికం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరిలో ఉపసంహరణల అనంతరం 40 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎన్నికల అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా మంగళగిరిలో నామినేషన్ దాఖలు చేశారన్నారు. అభ్యర్థుల వివరాలు.. బీఎస్పీ అభ్యర్థి కూరపాటి సుబ్బారావు, సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, టిడిపి అభ్యర్థి నారా లోకేష్, వైఎస్ఆర్ సిపి అభ్యర్థి మురుగుడు లావణ్య, ఎస్ యు ఎన్ పి పార్టీ అభ్యర్థి అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, ఎం ఎల్ అభ్యర్థి అబ్దుల్ గఫార్ షరీఫ్, టివిపి అభ్యర్థి కంచర్ల మేరీ శైలజ, ఐ ఎల్ పి అభ్యర్థి కే వెంకటరావు, జె సి వి ఐ పి అభ్యర్థిగా కె శ్రీనివాసరావు, పి ఆర్పి అభ్యర్థిగా జి రామారావు, టి ఆర్ ఎస్ పి అభ్యర్థిగా జంజనం కోటేశ్వరావు, ఎన్ ఎన్ కె పి అభ్యర్థిగా టీ కోటమ్మ, ఎం డి పి అభ్యర్థిగా పి వెంకట కృష్ణయ్య, బిసివై అభ్యర్థిగా బి రామచంద్ర యాదవ్, ఎన్ పి అభ్యర్థిగా ఆర్ సుబ్రహ్మణ్యం, పి పి ఐ అభ్యర్థిగా డి వెంకట నాగలక్ష్మి, జె ఆర్ బి పి అభ్యర్థిగా జె శ్రావణ కుమార్, ఎన్సిపి అభ్యర్థిగా షేక్ జలీల్, స్వతంత్ర అభ్యర్థులు ఏ రామకృష్ణ, డి కనకదుర్గ, కే నవీన్, కే సుధాకర్ బాబు, జి షణ్ముఖి, సిహెచ్ వెంకటరమేష్, సిహెచ్ సూర్య బాల ప్రకాష్, జె లోకేశ్వరరావు, డి వెంకట శివాజీ, ఎన్ శ్రీనివాస రావు, జి నాగరాజు, ఎన్ లావణ్య, పి నాగేశ్వరరావు, ఎం ప్రసన్నకుమార్, బి బిక్షమయ్య, ఆర్ కిషోర్ బాబు, ఎం లోకేశ్వరరావు, వి కిషోర్ బాబు, వై వినయ్ కుమార్ తంబి, బి శ్యామల నంద ప్రసాద్, ఏ శ్రీకష్ణ, షేక్ రహీం, పోటీల్లో ఉన్నారు.

పెదకూరపాడు బరిలో 11 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి పెదకూరపాడు

పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు పెదకూరపాడు నియోజకవర్గ ఆర్వో శ్రీరాములు తెలిపారు. సోమవారం నామినేషన్లు ఉపసంహరణ కార్యక్రమం జరిగింది. అయితే ఎవరు నామినేషన్లో ఉపసంహరించుకోలేదు. తెలుగుదేశం తరపున భాష్యం ప్రవీణ్, వైఎస్ఆర్సిపి తరపున నంబూరు శంకరరావు, కాంగ్రెస్ తరపున పమిడి నాగేశ్వరరావు, బీఎస్పీ తరపున వరగాని ఏడుకొండలు, ఇండిపెండెంట్‌గా ఆలా రామకృష్ణారావు, శెట్టి సింగారయ్య, బాణావత్ మురళీకృష్ణ నాయక్, గౌతు కట్ల అంకమ్మరావు, నంబూరు కళ్యాణ్ చక్రవర్తి, బంకా తిరుపతయ్య, పరగటి రాజు బరిలో నిలిచారు.

మాచర్ల పోటిలో 15 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి - మాచర్ల

మే 13న మాచర్ల అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో పోటి చేసేందుకు నామినేషన్స్ వేసిన వారు ఉపసంహరణకు ఎవరు ఉపసంహరించుకోకపోవటంతో 15మంది అభ్యర్థులు పోటిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి, వైసిపి పార్టీ అభ్యర్థిగా పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టరు యరమల రామచంద్రారెడ్డి, బిఎస్‌పి అభ్యర్థిగా గుండాల సైదులు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా నవులూరి శివారెడ్డి, పిరమిడ్ పార్టీ తరుపున బచ్చు వెంకటేశ్వర్లు, తెలుగు రాజాధికార సమితి తరుపున యెనుముల కేశవరెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా కుందురు వీరాంజనేయరెడ్డి, కోట్రా రాజేష్, గుమ్మడి కోటేశ్వరరావు, గోళ్ళ శ్రీనివాస రావు, డేగల సైదారాజు, సూర ప్రసాద్, విఆర్‌ఎస్ సత్యనారాయణచారి, షేక్ మాబుజానీలు ఉన్నట్లు వివరించారు. వీరందరికి గుర్తులు కేటయించినట్లు తెలిపారు. అయితే 14 నంబర్ అభ్యర్థి సత్యనారాయణచారికి గాజు గ్లాసు దక్కింది. జనసేన అభ్యర్థులు పోటి చేసిన చోట వారికి గాజు గ్లాసు కేటయిస్తారని, జనసేన పోటిలో లేని చోట స్వతంత్రులకు కేటయిస్తారని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఆర్‌ఓ వివరించారు.

తెనాలి నియోజకవర్గం నుంచి 13 మంది

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు, వాటి పరిశీలన, తిరస్కరణ, ఉపసంహరణల ప్రక్రియ ముగిసింది. చివరకు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలను రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్ సోమవారం వెల్లడించారు. తెనాలి నియోజకవర్గానికి మొత్తం 20 నామినేషన్లు దాఖలుకాగా, ఆరుగురి అభ్యర్థిత్వాన్ని రిటర్నింగ్ అధికారి తిరస్కరించిన సంగతి తెలసిందే. ఒకరు ఉపసంహరించుకోగా పోటీలో ఉన్న 13 మంది అబ్యర్దులు, వారు పోటీ చేస్తున్న పార్టీ, వారికి కేటాయించిన గుర్తుల వివరాలను వెల్లడించారు. వైసిపి నుంచి అన్నాబత్తుని శివకుమార్(సీలింగ్ ఫ్యాన్), జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ (గ్లాస్ టంబ్లర్), బిఎస్పీ నుంచి కారుమంచి సునీల్ సందీప్(ఏనుగు), సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ నుంచి శావల గోపాల్(మూడు నక్షత్రాలతో జండా), ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ నుంచి అమానుల్లా ఖాన్ పఠాన్(నిచ్చెన), తెలుగు జనతా పార్టీ నుంచి కొండూరు నాగరాజు(ఆపిల్), తెలుగు విజయం పార్టీ నుంచి చుక్కపల్లి ప్రసాద్(నగ్రిక్), పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జింకా మల్లిఖార్జునరావు(టెలివిజన్), జైభారత్ నేషనల్ పార్టీ నుంచి షేక్ బాషా(బ్యాటరీ టార్చ్), ఇండిపెండెంట్లుగా గడే రామకృష్ణ(తోపుడు బండి), తుమపాల నరేంద్ర(బక్కెట్), యంద్రపాటి అశోక్‌కుమార్(విజిల్), లక్ష్మణమూర్తి కోట(గ్యాస్ సిలిండర్) బరిలో ఉన్నారు. వచ్చే నెల 13న ఎన్నికలు జరుగనున్న సంగతి తెలసిందే.

గురజాల బరిలో 13మంది

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

గురజాల నియజకవర్గం నుండి 25నామినేషన్‌లు గాను 13మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటికి అర్హులు అయ్యారని గురజాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రమణకాంత్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గురజాల నియోజకవర్గం నుండి మెత్తం 37 నామినేషన్‌లు ధాఖలు అయ్యాయని నామినేషన్‌లు స్క్రూనిటిలో మెత్తం 25నామినేషన్‌లు 13మంది అభ్యర్థులు ఆమోదించబడ్డాయని తెలియజేశారు. 12 నామినేషన్‌లు తిరస్కరించబడ్డాయని పేర్కొన్నారు. నామినేషన్ ఆమోదించబడిని నామినేషన్‌ల వివరాలు తెలుపుతూ గుర్తింపు పొందిన జాతీయ,రాష్ట్ర పార్టీల నుండి 4నామినేషన్‌లు మరియు గుర్తింపులేని రిజస్టర్ కాబడిని పార్టీల నుండి మరో 4నామినేషన్‌లు అలాగే మరో 5 స్వంతంత్ర అభ్యర్థుల నామినేషన్‌లు ఆమోదించబడ్డాయని పేర్కొన్నారు.అభ్యర్థుల వివరాలు మరియు వారికి కేటాయించిన గుర్తలు ప్రకారం ఇండియా కూటమి అభ్యర్థి తియ్యాగూర యలమందరెడ్డి హస్తం గుర్తు, వైసిపి అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి సీలింగ్ ఫ్యాన్ గుర్తు, ఉమ్మడి కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సైకిల్ గుర్తు, బహుజనసమాజ్ పార్టీ అభ్యర్థిగా నాగెండ్ల యోబు ఏనుగు గుర్తు, నేషనల్ నవ క్రాంతి పార్టీ అభ్యర్థిగా కనకం శ్రీనివాసరావు గుర్తు తాపీ, జైభీమ్‌రావు భారత్ పార్టీ అభ్యర్థిగా జూలూరి రమేష్ కోటు గుర్తు, ఆంధ్రరాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థిగా గడ్డం శ్రీనివాసరావు గుర్తు వజ్రం, అఖిల భారతీయ జనసంఘ పార్టీ అభ్యర్థిగా నీరుమళ్ళ శ్రీనివాసరావు సితార, స్వతంత్ర అభ్యర్థిగా కొప్పరపు పురుషోత్తమరావు బక్కెట్, గంగవరపు మలమ్మ లోలకం గుర్తు, చేదేలా నాగార్జున ఎయిర్ కండీషనర్, బాదం శ్రీనివాసరెడ్డి కుండు గుర్తు, కోయ రామారావు విజిల్ గుర్తులను కేటాయించినట్లు అధికారి తెలియజేశారు.

ప్రత్తిపాడు నియోజకవర్గంలో బరిలో నిలిచిన అభ్యర్థులు

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అధికారుల తెలిపారు. వారికి ఆర్వో శ్రీకర్ గుర్తు లు కేటాయించారు. కాంగ్రెస్‌పార్టీ నుండి కొరివి వినయ్‌కుమార్, వైసిపి నుండి బలసాని కిరణ్‌కుమార్, టిడిపి నుండి బూర్ల రామాంజనేయులు, ,బహుజన సమాజ్ పార్టీ జి మురాలి దర్ ఏనుగు గుర్తు, పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియ చల్లా శరత్ కుమార్ టేలివిజన్, జైభారత్ నేషనల్ పార్టీ పల్లపాటి నవీన్ బ్యాటరీ టార్చ్, ఇండియన్ లేబర్ పార్టీ (అంబేద్కర్ పూలే) రోట్టే జాతీయ జనసేన పార్టీ నుంచి బుర్రి రాంబాబు పెన్ స్టాండ్, బారత చైతన్య యువజన పార్టీ నుంచి ఎస్ ఎస్ రాని గన్నా కిసాన్, స్వతంత్రఅభ్యర్థులు కత్తి అరుణ్ కుమార్‌కు కుండ, చంద్రం కృష్ణంరాజుకు కరెంట్ స్తంభం, బెజ్జం నాగరాజు కు విజిల్ గుర్తు, కె రజిని కాంత్ కి బకెట్ గుర్తులను కేటాయించారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగిసింది. సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 22 మంది అభ్యర్థులు 38 నామినేషన్లు వేశారు. ఈనెల 26న నామినేషన్ల పరిశీలన అనంతరం సరిగా లేని ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. 20 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. వీరిలో ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. స్వతంత్ర అభ్యర్థులు బొర్రా వెంకట అప్పారావు, షేక్ దరియావలీ, సూలం రాజ్యలక్ష్మి, ఎల్.రవికుమార్, తోట వెంకటేశ్వరరావు వీరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో 9 మంది వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు కాగా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు... అంబటి రాంబాబు (వైసిపి), కన్నా లక్ష్మీనారాయణ (టిడిపి), చుక్కా చంద్రపాల్ (కాంగ్రెస్), పేరిపోగు నవీన్‌బాబు (బిఎస్‌పి), జొన్నలగడ్డ విజయ్ కుమార్ (జెబిపి), రంగిశెట్టి నాగేశ్వరరావు (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), గోదా వెంకట రమణ (జాతీయ జనసేన పార్టీ), షేక్ దరియావలీ (జై భారత్ నేషనల్ పార్టీ), యమ్మాజి హనుమంతరావు (యుగం తులసి పార్టీ)కాగా స్వతంత్ర అభ్యర్థులు మేకల వేణుమాధవ్‌రెడ్డి, పాడి మణికంఠ, మేకల సుబ్బారావు, గడ్డం రాంబాబు, పి.గోవింద రమేష్‌బాబు, కందుకూరు జక్రీయా. స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విమురళీకృష్ణ ఎన్నికల గుర్తులు కేటాయిస్తున్నారు.

అప్పారావును బుజ్జగించిని టిడిపి నేతలు

స్వతంత్ర అభ్యర్థి బొర్రా వెంకట అప్పారావును టిడిపి నాయకులు బుజ్జగించారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగపడిన ఆయన జనసేనకు, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పదవికి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. టిడిపి జనసేనతో పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో ఉమ్మడి అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణను ప్రకటించగా ఆయన తమకు గౌరవం ఇవ్వటం లేదని, టిడిపి కార్యక్రమాలకు పిలవకుండా అవమానిస్తున్నారని అప్పారావు గతంలో ఆరోపించారు. అయితే ఆయన పోటీ టిడిపిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండడంతో ఆయనకు టిడిపి నాయకులు మంతనాలు జరిపారు. గురజాల నియోజకవర్గం టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ చర్చలు జరిపారు. కూటమి అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అప్పారావుతో జనసేన తాడేపల్లిగూడెం అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాసరావు ఫోన్‌లో మాట్లాడారు. వీటన్నింటి క్రమంలో ఆయన మెత్తబడడంతో అప్పారావు, యరపతినేని శ్రీనివాసరావు సోమవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. అప్పారావు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. కన్నా లక్ష్మీనారాయణ విజయం కోసం కృషి చేస్తానన్నారు.



నామినేషన్ ఉపసంహరణ కోసం అప్పారావును ఆర్ఒ కార్యాలయానికి తీసుకెళ్తున్న కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మాచర్ల

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మాచర్ల అసెంబ్లీ స్థానానికి మొత్తం 15 మంది అభ్యర్థులుండగా 1వ నంబర్‌లో బిఎస్‌పి అభ్యర్థి గుండాల సైదులు, 2వ నంబర్‌లో టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి, 3వ నంబర్‌లో వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, 4వ నంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి న్నారు. బ్యాలెట్ యూనిట్‌లోపై వరసలోనే ప్రధాన పార్టీల అభ్యర్థులు ఉండటం వలన ఓటర్లకు గజిబిజి లేకుండా పోయిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

గుండెపోటుతో అచ్చంపేట ఎంఈఓ మృతి

ప్రజాశక్తి-అచ్చంపేట

గుండెపోటుకు గురైన అచ్చంపేట ఎంఇఒ-1 మేడ శ్రీనివాసరావు సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. శ్రీనివాసరావు తన కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ కుప్పకూలిపోగా అక్కడున్న వారు వెంటనే వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భౌతికకాయాన్ని స్వగ్రామమైన మేడికొండూరు మండలం పేరేచర్లకు తరలించారు. ఆయన మృతిపట్ల పలువురు అధికారులు, ఉపాధ్యాయులు సంతాపం ప్రకటించారు.

రేపు ముస్లిమ్ మైనార్టీల సదస్సు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నియోజకవర్గ స్థాయి ముస్లిమ్ మైనార్టీల సదస్సు బుధవారం స్థానిక ఎస్ఎంఎస్ షాదీఖానాలో నిర్వహిస్తామని ముస్లిమ్ మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు బాజీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా వైసిపి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అసెంబ్లీ అభ్యర్థి కావటి శివ నాగ మనోహర్ నాయుడు, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా, హఫీజ్ ఖాన్ పాల్గొంటారని తెలిపారు.

అభ్యర్థులు జమా ఖర్చులు చూపాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఎన్నికల బరిలో నిలబడిన అభ్యర్థులు జమా ఖర్చులు చూపాలని నియోజకవర్గ ఆర్వో శ్రీరాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే రెండవ తేదీ, ఆరవ తేదీ 10వ తేదీన వీటిని చూపాలని, రోజువారి ఖర్చులను బ్యాంకు పాస్ పుస్తకం ద్వారా తెలపాలని, లేకుంటే చట్టపర చర్యలుంటాయని పేర్కొన్నారు.



మజ్జిగ చలివేంద్రానికి వితరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి : స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం (పిఎస్‌వికె) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం 14వ రోజు కొనసాగింది. సోమవారం పంపిణీకి శ్రీనివాస మెటల్ స్టోర్స్ గ్రంధి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య సరోజినీదేవి ఆర్థిక సాయం చేయగా పంపిణీని ఆమె కుమారుడు శ్రీనివాసరావు ప్రారంభించారు. నిర్వాహకులు పిఎస్‌వికె కన్వీనర్ పి.సూర్యప్రకాశరావు, ఎ.వెంకట్ నారాయణ, ప్రజాసంఘాల నాయకులు ఐ.లింగయ్య, జి.రజని, కె.సుధారాణి, ఐ.అరుణ, టి.రాము, పి.వీరేశం, ఎ.జయరామయ్య, షేక్ మస్తాన్‌వలి, పి.రామారావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ఎన్నికల సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకులు సుమీత్ కుమార్, జార్జ్ జోసేఫ్, గౌతామన్, భురే సర్వేశర నరేద్ర, శ్రీహరి ప్రతాప్ షాహీ, పోలీస్ పరిశీలకులు అజిత్ సింగ్ సమక్షములో నిర్వహించారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల పీఓ, ఏపీఓల, ఓ.పి.ఓలు సూక్ష్మ పరిశీలకులుకు రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్ మాట్లాడుతూ పోలింగ్ పర్సనల్స్ ఎన్నికల శిక్షణా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని, ఈ విషయమై సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోలింగ్ పర్సనల్స్‌కు తెలపాలని చెప్పారు. ఎన్నికల శిక్షణకు సంబంధించిన ట్రైనింగ్ ఆర్డర్స్ పోలింగ్ పర్సనల్స్ అందరికీ వస్తాయన్నారు.



టిడిపి పాలనలో సూపర్ సిక్స్ ఏమైంది

ప్రజాశక్తి - వినుకొండ

టిడిపి హయాంలోసూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని వైసిపి వినకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు ప్రశ్నించారు. మండలంలోని తిమ్మాయపాలెం తదితర గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుందన్నారు. టిడిపి హయాంలో 30 లక్షల మందికే పింఛన్లు ఇస్తే, వైసిపి పాలనలో 70 లక్షల మందికి అందించామని చెప్పారు. వినుకొండ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ఇంజినీరింగ్ కాలేజ్, హార్టికల్చర్, అగ్రికల్చర్ కాలేజీల నిర్మాణానికి అనుమతులు తెచ్చామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలంటే వైసిపిని మళ్లీ గెలిపించాలన్నారు.



ఇసుక అక్రమాలపై అరెస్టులు పల్నాడు నుంచే మొదలు పెట్టాలి

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో ఇసుక అక్రమాలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభిస్తే అది పల్నాడు ప్రాంతం నుంచి మొదలు కావాలన్నాని ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు న్నారు. గుండ్లకమ్మ వాగును కొల్లగొట్టిన ఇసుక బందిపోటు బొల్లా బ్రహ్మనాయుడితో తక్షణం ఊచలు లెక్కబెట్టించాలన్నారు. నూజండ్ల మండలం వి.అప్పాపురంలో 35 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరగా వారికి వినుకొండలోని కార్యాలయంలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆహ్వానం పలికారు. వారు మాట్లాడుతూ ప్రజలందరికీ కనిపిస్తోన్న ఇసుక అక్రమాలు అధికారులకు మాత్రం కనిపించలేదన్నారు. జిల్లాకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలూ అదే పనిలో ఉన్నారన్నారు.



గురజాలకు ప్రత్యేక మేనిఫెస్టో : యరపతినేని

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : గురజాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక మేనిఫోస్టో రూపొందించామని ఎన్‌డిఎ కూటమి తరపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కోనంకి, పాత గణేశునిపాడు గ్రామాల్లో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత గురజాల అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి జరగాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలకు ఓటేయాలన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని జానపాడు, గుత్తికొండ, జూలకల్లు, పందిటివారిపాలెం, చిన్న ఆగ్రహారం, పెద్ద ఆగ్రహారం, మంగాపురం క్యాంపు, చెన్నాయిపాలెం, బ్రహ్మణపల్లి, కామేపల్లి, కరాలపాడు, తుమ్మలచెరువు గ్రామాల ప్రచారంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు అభ్యున్నతి సాధించాలన్నా కూటమి గెలవాలన్నారు. ప్రచారాల్లో నాయకులు ఎన్.ధనంజయరెడ్డి, యు.నాగమల్లికార్జునరావు, జి.వెంకటేశ్వర్లు, ఎం.సాంబశివరావు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ వ్యవస్థపై టిడిపి దుష్ప్రచారం : మహేష్‌రెడ్డి



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఎన్నికల సమీపిస్తుండడంతో టిడిపి విష ప్రచారాలు చేస్తోందని వైసిపి గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రైవేట్ ప్రాపర్టీ పత్రాలను ప్రభుత్వం తనకా పెట్టుకుంటుందని, నకిలీ పత్రాలే భూ యజమానులకు ఇస్తారంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ వ్యవస్థ పాత పద్ధతిలోనే కొనసాగుతుందన్నారు. జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో ఆచరణకు సాధ్యంగా ఉంటే టిడిపి రోజుకో మేనిఫెస్టో విడుదల చేస్తూ అలవిగాని హామీలతో ప్రజల్ని మోసం చేస్తోందని విమర్శించారు. వైసిపి మేనిఫెస్టో ఆవు లాగా ఉంటే టిడిపి మేనిఫెస్టో తన్నే ఆంబోతు లాగా ఉందని వ్యాఖ్యానించారు. గతంలో రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ వంటి హామీలిచ్చిన చంద్రబాబు వాటిని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వైసిపి పాలనలో రాష్ట్రం అప్పులు పాలైందని చెబుతున్న చంద్రబాబు తన పాలనలో సంపద ఎందుకు సృష్టించలేదని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు.

పల్లెగుంటలో మహేష్‌రెడ్డికి చేదు అనుభవం

ప్రజాశక్తి-గురజాల : మండలంలోని పల్లెగుంట గ్రామంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. ఆయన గ్రామంలో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం చేస్తుండగా సచివాలయ అంశంపై గ్రామస్తులు నిలదీశారు. గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేసినా దాన్ని ఎమ్మెల్యే సామాజిక తరగతికి అనుకూలంగా ఉండేందుకని అంబాపురానికి ఎందుకు తరలించారని ప్రశ్నించారు. అయితే దీనికి మహేష్‌రెడ్డి నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతోపాటు తన ఇష్టం వచ్చినట్లు చేస్తానని ఆగ్రహంతో మాట్లాడారు. గ్రామస్తులు మరింతగా ఎదురుతిరగడంతో మహేష్‌రెడ్డి వెనుతిరిగి వెళ్లిపోయారు.

వావిలాల గోపాలకృష్ణయ్యకు నివాళులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : నిడారంబర జీవితాన్ని గడిపిన వావిలాల గోపాలకృష్ణయ్యను నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పలవురు పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వావిలాల గోపాలకృష్ణయ్య 21వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని వావిలాల స్మృతివనంలో విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరిలో వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబు, టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ అభ్యర్థి చుక్కా చంద్రపాల్, జై భీమ్‌రావు భారత్ పార్టీ అభ్యర్థి జె.విజయ్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, విజన్ గ్రూప్ అధినేత బొర్రా వెంకట అప్పారావు ఉన్నారు.





వివరాలు వెల్లడిస్తున్న దిలీప్ రాజా, కె. సుబ్రహ్మణ్యం, ఎన్.సుధాకర్

4న సినీ దర్శకుల దినోత్సవం

ప్రజాశక్తి-తెనాలిరూరల్


'మా ఏపీ' ఆధ్వర్యంలో మే 4న సినీ దర్శకుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు, సినీదర్శకులు దిలీప్ రాజా పేర్కొన్నారు. స్థానిక సుల్తానాబాద్ రత్న ఫార్చ్యూన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. దర్శక నిర్మాత దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని దాసరి స్మారక పురస్కారాన్ని జాతీయ అవార్డు గ్రహీత, దర్శకులు సి.ఉమామహేశ్వరరావుకు అందజేస్తున్నట్లు చెప్పారు. అంకురం, మౌనం, శ్రీకారం లాంటి చిత్రాలకు ఉమామహేశ్వర రావు దర్శకత్వం వహించారని తెలిపారు. అలాగే, దాసరి నారాయణరావు దర్శకత్వంలో అనేక సినిమాలకు శిష్యరికం చేసిన భరత్ పారేపల్లికి దాసరి పురస్కారాన్ని, సూపర్ స్టార్ కృష్ణ పురస్కారాన్ని దర్శకులు బోయపాటి కామేశ్వరరావుకు ఇస్తున్నట్లు చెప్పారు. ఎపికు చెందిన దర్శకులు అచ్చన శ్రీనివాస్ యాదవ్, ఓం సాయి, బి.సోమ సుందరం, డాడీ శ్రీనివాస్, చలువాది శివప్రసాద్, సురేష్ ముఖర్జీలను సత్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సినీ కథానాయికలు దివిజ, మౌనిక రెడ్డి, ఎపి ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ చైర్మన్ కుమార్ పంప్స్ అండ్ మోటార్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎపిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్మాత నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ ఎపి లో సినిమా నిర్మాణం జరగాలంటే అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. సమావేశంలో ఆహ్వాన కమిటీ సభ్యులు వి.విజయభాస్కర్, మిలటరీ ప్రసాద్, దర్శకుడు రత్నాకర్, వెంకి రావణ్, శ్రీకాంత్, ఇంటూరి విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఓట్ల కోసం అట్లు

ప్రజాశక్తి-మంగళగిరి



మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మురుగుడు లావణ్య సోమవారం మంగళగిరి పట్టణంలోని రాజీవ్ గృహకల్ప, పావురాల కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పరిపాలన చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరలా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసిపి నాయకులు ఎం.సుధారాణి, పి.రత్న కుమారి, ఎం.మల్లేశ్వరరావు, మురుగుడు సత్యం పాల్గొన్నారు.



పెదనందిపాడులో అమరావతి రైతుల ప్రచారం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

మూడు రాజధానులు పేరుతో అమరావతిని ముక్కలు చేయాలని చూసిన వారికి ఓట్లు వేయొద్దని. సోమవారం సాయంత్రం అమరావతి ప్రాంతం నుండి పెదనందిపాడు వచ్చిన పలువురు మహిళా రైతులు ఓటర్లను అభ్యర్థించారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పత్తిపాడు అభ్యర్థి రామాంజనేయులను గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖరులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు నర్రా బాలకృష్ణ , ముద్దన నగరాజకుమారి, ముద్దన రాఘవయ్య, పోపూరి లక్ష్మీ నారాయణ, పార్టీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఆంక్షలతో సతమతం

ప్రజాశక్తి-తెనాలి

సిఎం జగన్ సభ సందర్భంగా పట్టణంలో వాహనాల రాకపోకల నియంత్రణతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభ సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో జరిగింది. ఈ నేపథ్యంలో తెనాలిలో వాహనాల రాకపోకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. మధ్యాహ్న 3 గంటలకు సభ జరుగనుండగా ఉదయం 11 గంటల నుంచి తెనాలి నుంచి నారాకోడూరు వైపు ద్విచక్రవాహనాలు మినహా మిగిలిన వాహనాలను అనుమతించలేదు. నారాకోడూరు మీదుగా వెళ్లాల్సిన బస్సులు ఇతర వాహనాలను నందివెలుగు మీదుగా గుంటూరుకు మళ్ళించారు. దీంతో, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులపై కార్ల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా సమయానికి నాలుగు గంటలు ముందుగానే ట్రాఫిక్ ఆంక్షలు విధించడంపై ప్రశ్నించారు.



మార్కెట్ వంతెనపై వాహనాల రాకపోకల నియంత్రణ..

అమరా సుబ్బారావుకు సతీ వియోగం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు భార్య అమర లక్ష్మి (37) ఆదివారం సాయంత్రం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో ఆమె స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. ఆమెకు కొడుకు, కుమార్తె ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్, జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆదివారం రాత్రి సుబ్బా రావు నివాసానికి చేరుకొని, లక్ష్మి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అతి చిన్న వయసులోనే గుండెపోటుతో లక్ష్మి మరణించడం దురదృష్టకరమని లోకేష్ అన్నారు. అమర సుబ్బారావును పరామర్శించిన ఆయన, టిడిపి, తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సోమవారం ఉదయం లక్ష్మి అంతిమయాత్ర కుంచనపల్లిలో జరిగింది. లక్ష్మీ భౌతిక కాయానికి నివాళులర్పించిన వారిలో సిపిఎం మంగళగిరి శాసనసభ అభ్యర్థి జొన్న శివశంకరరావు, తెలుగుదేశం గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కుంచనపల్లి గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శులు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, సిపిఐ మంగళగిరి ఏరియా నాయకులు చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్ బాబు, వైసిపి గ్రామ అధ్యక్షులు మిరియాల రాంబాబు, వైసిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, తెలుగుదేశం కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి బిరుదు గడ్డ రమేష్, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకల రాజ, పసుపులేటి అశోక్ ఉన్నారు.



లక్ష్మీ భౌతికాయానికి నివాళులర్పిస్తున్న నారా లోకేష్



లక్ష్మి (ఫైల్)

పొన్నూరు ప్రజలకు సిఎం క్షమాపణ చెప్పాలి

ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ డిమాండ్

ప్రజాశక్తి -పొన్నూరు

గత ఐదేళ్లుగా ఏ ఒక్క అభివృద్ధి పని చేయని ముఖ్యమంత్రి జగన్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని, ఓట్ల కోసం పొన్నూరు వచ్చిన ఆయన ఇక్కడి ప్రజలకు క్షమాపణ చెప్పాలనిటిడిపి-జనసేన-బిజెపి కూటమి పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం చింతలపూడిలోని డివిసి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి ఓట్లు వేసిన పొన్నూరు ప్రజలను జగన్, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మోసం చేశారని విమర్శించారు. నియోజకవర్గాన్ని దోపిడీలకు, అవినీతికి, అక్రమాలకు, హత్యలకు, దాడులకు చిరునామాగా మార్చారని



ఆరోపించారు. దళితుడైన బియ్యం వ్యాపారి బర్నబాసుని వైసిపి రేషన్ మాఫియా హత్య చేసినట్లు ఆధారాలున్నా పట్టించుకోలేదని, అదే రేషన్ మాఫియా.. బాషా అనే మార్కెట్ యార్డు ఉద్యోగిని లారీతో ఢీ కొట్టి చంపేసిందని, చేబ్రోలు మండలంలో వికలాంగుడిని అధికారపార్టీ నాయకులు పొట్టనబెట్టుకున్నా చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల గురించి మాట్లాడే ముఖ్యమంత్రి జగన్.. అనుమర్లపూడిలో దళితులకు చెందిన రూ.50 కోట్లు విలువైన భూమిని ఎమ్మెల్యే రోశయ్య తన బినామీ పేర్లతో రాయించు కుంటే ఏం చేస్తున్నారని ధూళిపాళ్ళ నరేంద్ర ప్రశ్నించారు.

కూటమి అభ్యర్థుల ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి



సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ స్థానిక 31 వ వార్డులో సోమవారం ప్రచారం నిర్వహించారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ భార్య డాక్టర్ మనోహరం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలోని 6 అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు.

ప్రజాశక్తి-మంగళగిరి



రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపికి వచ్చే ఎన్నికలలో ఓటమి ఖరారైందని కూటమి నాయకులు అన్నారు. మంగళగిరి పట్టణం 27వ వార్డులోని రాజీవ్ గృహ కల్ప, పావురాలకాలనీ, మార్కండేయ కాలనీ, మన్యం వారి వీధిలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళగిరి పట్టణ టిడిపి అధ్యక్షులు దామర్ల రాజు, జనసేన ఎంటి ఎంసి అధ్యక్షులు ఎం.వెంకట మారుతిరావు, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెదపరిమిలో 'జయహో బిసి'

ప్రజాశక్తి - తుళ్లూరు



రాష్ట్రంలో సంక్షేమం - అభివృద్ధి మధ్య సమతుల్యత లోపించిందని బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్థల సదా శివరావు అన్నారు. సోమవారం రాత్రి పెదపరిమిలో జయహో బిసి సభ జరిగింది. కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు టి. శ్రీనివాస్,పి .సతీష్ ,శ్రీనివాసరావు, టి. శివశంకరరావు, సిహెచ్ సుధాకర రావు, శాఖమూరు, నెక్కల్లు, అనంత వరం,పెదపరిమిలకి చెందిన బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలం అఖిలభారత భక్త మార్కండేయ పద్మశాలీయుల

నిత్యఅన్నదాన సత్రం ధర్మకర్తల సంఘ సభ్యుడిగా అందే శివశంకరరావు

ప్రజాశక్తి-మంగళగిరి



పాత మంగళగిరికి చెందిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ అందే శివశంకరరావు భద్రాచలంలోని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీయుల నిత్య అన్నదాన సత్రం ధర్మ కర్తల సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం విలేకరులకు తెలిపారు. చేనేత వస్త్ర ఉత్పత్తి వ్యాపారంలో అపార అనుభవాన్ని గడించి శివ శంకర శారీస్ అధినేతగా వ్యాపార రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. తాజాగా భద్రాచలంలోని అఖిల భారత భక్త మార్కండేయ పద్మ శాలీయుల నిత్య అన్నదాన సత్రం ధర్మకర్తల సంఘ సభ్యునిగా అందే శివశంకరరావు ఎన్నికైనందుకు పద్మశాలి ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

నిత్యజీవితంలో సైన్స్

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం విజయవంతంగా నడుస్తుంది. సోమవారం నిత్య జీవితంలో సైన్స్ అనే అంశంపై రాయపాటి శివ నాగేశ్వరరావు పిల్లలకు అవగాహన కల్పించారు. పెద్దఎత్తున అపార్టుమెంట్ల నుంచి బాలబాలికలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ రమ్య, కల్యాణి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన మానసరెడ్డితో మనోహర్, రాజేంద్రప్రసాద్

జనసేనలోకి వైసిపి కౌన్సిలర్

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికలవేళ పార్టీ ఫిరాయింపులు మొదలయ్యాయి. వైసిపికి భారీ షాక్ తగిలింది. పట్టణంలోని 31 వ వార్డుకు చెందిన వైసిపి కౌన్సిలర్ గోగిరెడ్డి మానస రెడ్డి సోమవారం జనసేనలో చేరారు. చెంచుపేటలోని రావి కన్వెన్షన్ లో కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమక్షంలో ఆమె పార్టీలో చేరారు. ఆమెతో పాటు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ వి ఆదిలక్ష్మి కూడా జనసేనలో చేరారు. వైసీపీకి ఎంతో కీలకంగా ఉన్న వార్డులో ఆ కౌన్సిలర్ పార్టీ ఫిరాయించడం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉంటే మానసరెడ్డి పార్టీ మారతారన్న ఊహాగానాలు ప్రారంభమైనప్పటికీ నియంత్రించే ప్రయత్నం వైసిపి చేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి కొంతమంది కౌన్సిలర్లు కూడా పార్టీ ఫిరాయిస్తారన్న ప్రచారం సాగుతోంది.

'దళిత ద్రోహి జగన్ కు బుద్ధి చెప్పండి'

ప్రజాశక్తి-మంగళగిరి



దళితులను కొట్టి, హత్యలు చేస్తున్న వారికి సీట్లు ఇస్తున్న జగన్‌కి ఓట్లు వేయాలా అని ఒక్కసారి ఆలోచించుకోవాలని ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు సూచించారు. మంగళగిరి లోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూఎస్సీలకు కేటాయించిన 27 పథకాలు రద్దు చేసి రూ.72 వేల కోట్లను దోచుకున్న దళిత ద్రోహి అని ఆరోపించారు.మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థి గుర్రం రామా రావును గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గుర్రం రామారావు మాట్లాడుతూ వైసిపి మేనిఫెస్టోలో ఎస్సీలకు ఒక్క పథకం కూడా లేదని అన్నారు. సమావేశంలో నాయకులు సైనం జాన్ బాబు, ఎన్ శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చులు తనిఖీ చేయించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పోటీలో ఉన్నఅభ్యర్థులు ఎన్నికల ఖర్చులను తమకు అందించిన ఎన్నికల ఖర్చుల రిజిస్టర్‌లో నమోదు చేయాలని నగర కమిషనర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 14 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి 1951 భారత ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 77(ఐ) ప్రకారం తమ ఖర్చులను నిర్దేశిత రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఖర్చులు నమోదు చేసిన రిజిస్టర్ ని, బిల్లులు, ఓచర్లను మేనెల 1, 5, 10 తేదీల్లో ఎన్నికల వ్యయ పరిశీలకుల తనిఖీకి అందించాలని తెలిపారు. అభ్యర్థులుగానీ, అభ్యర్థి ఎన్నికల ఏజంట్ తప్పనిసరిగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకునితో తనిఖీ చేయించుకోవాలని, అనర్హతకు గురి అవుతారని పేర్కొన్నారు.

రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో టిజెపిఎస్‌లో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

స్థానిక టి.జె.పి.యస్ కళాశాలలో సోమవారం రమేష్ హాస్పిటల్ వారు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ఉచిత బి.పి. షుగర్, లంగ్స్, హార్ట్ ఈ.సి.జి. పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మేజర్. ఏ.బి.పి.మనోహర్ మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనశైలి, సరైన ఆహారం, ప్రతి రోజు వ్యాయామం వంటివి లేకపోవడం వలన కొన్ని రకాల జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అటువంటి వాటికి ముందుగానే పరీక్షలు నిర్వహించి తగిన వైద్యం అందిస్తే అందరూ సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు. కళాశాలలో ఇంటర్, డిగ్రీ, పి.జి. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి పరిక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య బందం, కళాశాల అధ్యాపకులు డాక్టర్. జె.వి.సుధీర్‌కుమార్, మేజర్. పి.కుమార్‌రాజా, జి. సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చలపతిలో దివీస్ లాబోరేటరీస్ ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు


ఎంపికైన విద్యార్థులతో కంపెనీ, కళాశాల ప్రతినిధులు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో దివీస్ ల్యాబరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు సోమవారం బి.ఫార్మసీ, యం.ఫార్మసీ, ఫార్మా-డి విద్యార్థులకు ట్రైనీ సూపర్‌వైజర్, హెల్పర్ విభాగాల్లో ఉద్యోగాల కోసం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ ఈ ప్రాంగణ ఎంపికల్లో 90 మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది అర్హత సాధించారన్నారు. ఎంపికైన వారికి రూ.2.1 లక్షల నుండి రూ.2.8 లక్షల వార్షిక వేతనం అందుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రామారావు, చైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందనలు తెలిపారు.


సుబ్బారావు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న పాశం రామారావు తదితరులు ఇన్‌సెట్ (ఫైల్‌ఫోటో సుబ్బారావు)

సిపిఎం నాయకులు ధూళిపాళ్ల సుబ్బారావు కన్నుమూత

ప్రజాశక్తి - తెనాలి

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి సిపిఎం నాయకులుగా కడదాకా నిలిచిన ధన్యజీవి ధూళిపాళ్ల సుబ్బారావు అని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. బాపట్ల జిల్లా కొల్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు ధూళిపాళ్ల సుబ్బా రావు (70) సోమవారం మృతి చెందారు. స్వగహంలో ఉంచిన మృతదేహాన్ని సిపిఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ సుబ్బారావు కమ్యూనిస్టు నాయకుడిగా అనేక ఆటు పోట్లు తట్టుకుని, పేదప్రజల పక్షాన నిలబడిన విశిష్ట వ్యక్తని చెప్పారు. పార్టీ కోసం, పార్టీ భవన నిర్మాణాల కోసం ఆయన భూరి విరాళాలు ఇచ్చి పార్టీని ఆదుకున్నారని, పార్టీలో పూర్తి కాలం కార్య కర్తల యొక్క అవసరాల్ని గుర్తించి, వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిచ్చే వారని కొని యాడారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి సిపిఎం పార్టీ నాయకుడిగా నిలిచారన్నారు. కూలి రేట్ల కోసం, పేదలకు నివేశన స్థలాలు, రైతాంగ సమస్యల మీద సుబ్బా రావు పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి, నాయకులు కంతేటి శ్రీమన్నారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తోడేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

3వ తేదీ నుండి హోం ఓటింగ్


మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు :సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే3వ తేదీ నుండి ప్రారంభమయ్యే హెూం ఓటింగ్‌ని అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని నగర కమిషనర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. ఓటింగ్ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజంట్లు కూడా ఉంటారన్నారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో హెూం ఓటింగ్, ఈవిఎంల కమిషనింగ్, ఫెసిలిటేషన్ సెంటర్స్ అంశాలపై ఏఆర్‌ఓలతో కలిసి సెక్టార్ అధికారులు, హోం ఓటింగ్ బందాలు, పోస్టల్ బ్యాలెట్ బందాల సభ్యులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా అమలు చేస్తున్న హెూం ఓటింగ్ విధివిధానాలపై విధులు కేటాయించబడిన వారంతా సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. హోం ఓటింగ్ సమయంలో పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ రికార్డ్ చేయబడుతుందని, పోటీలో ఉన్న అభ్యర్థులుగానీ వారి పోలింగ్ ఏజంట్లు కూడా ఉండవచ్చని తెలిపారు. కానీ ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరగాలని, ఓటు వేసే వారికి ప్రత్యేక కంపార్ట్మెంట్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీసు సిబ్బంది ఉంటారన్నారు. ఇందుకోసం తూర్పు నియోజకవర్గంలోని హోం ఓటింగ్ కోసం 5 బందాలను ఏర్పాటు చేశామమని, ఆయా బందాలను పర్యవేక్ష ణకు ఏఆర్‌ఓ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో మైక్రో అబ్జర్వర్ టీంలను కూడా నియమించామన్నారు. ఒక్కో బందానికి రూట్‌మ్యాప్ సిద్ధం చేశామని, పోలింగ్ స్టేషన్ల వారీగా విధులు కేటాయించబడిన సిబ్బంది సంబంధిత బిఎల్‌ఓలతో సమన్వయం చేసుకోవాలన్నారు. బిఎల్‌ఓలు తమ పరిధిలోని హెూం ఓటర్లకు ఓటింగ్ విధానం, ఏరోజు ఓటు వేయాలి, అవసరమైన గుర్తింపు కార్డులు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్గించాలన్నారు. సమావేశంలో ఏఆర్‌ఓలు సునీల్‌కుమార్, భీమరాజు, ప్రదీప్‌కుమార్, వెంకటలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కష్ణయ్య, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

2న బాపట్లలో యుటిఎఫ్ రాష్ట్ర సదస్సు

'ప్రజాస్వామ్యం - సవాళ్ళు' అంశంపై

ప్రజాశక్తి-గుంటూరు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎన్ వెంకటేశ్వర్లు, తదితర నాయకులు

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలలో భాగంగా మే 2వ తేదీ బాపట్లలో 'ప్రజాస్వామ్యం-సవాళ్ళు' అనే అంశంపై రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం గుంటూరు బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాల యంలో సదస్సు పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న యుటిఎఫ్ ఏర్పడిందని, ఆనాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న సంఘంగా అగ్రగామిగా ఉందని తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటానికి కషి చేస్తున్నామని తెలిపారు. నైతిక విలువలు, సజనాత్మకత, సైంటిఫిక్ టెంపర్ విద్యార్థులకు అలవడం కోసం నిరంతరం ఉపాధ్యాయులుగా యూటీఎఫ్ కార్యకర్తలుగా ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.ఈ క్రమంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు, నాయకులు జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏ.ఎల్. శివపార్వతి, సి.హెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, యు.రాజశేఖర్‌రావు, యం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, యం.డి. షకీలాబేగం, బాజీబాబా, బురాన్ పాల్గొన్నారు.

నేడు తెనాలికి రానున్న చంద్రబాబు

భారీర్యాలీ, బహిరంగసభ - ఏర్పాట్లు పరిశీలించిన కూటమి నాయకులు

ప్రజాశక్తి తెనాలి :టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తెనాలి రానున్న సంగతి తెలిసిందే. టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్న నేపద్యంలో కూటమి ఆధ్వర్యంలో ఏర్పాట్లలో నాయకులు బిజీ అయ్యారు. ఆలపాటి సారధ్యంలో సోమవారం తెనాలి పట్టణ, గ్రామీణ, కొల్లిపర మండల నాయకులతో విడివిడిగా కీలక సమావేశం నిర్వహించారు. చంద్రబాబు సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ప్రత్యేకంగా చంద్రబాబు రాకపై ప్రచారం నిర్వహించారు. అలాగే కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తో కలిసి మార్కెట్ కూడలి లోని సభా వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో చంద్రబాబునాయుడు సుల్తానాబాద్ చేరుకుంటారని, అక్కడి నుంచి భారీ ర్యాలీగా సభా వేదికకు వచ్చి బహిరంగ సభలో మాట్లాడతారన్నారు. కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో జరగబోయే అభివృద్ధి, ముఖ్యంగా తెనాలి నియోజకవర్గంలో అభివృద్ధి ప్రణాళికను చంద్రబాబు సభా వేదికపై వివరిస్తారన్నారు. నాయకులు అభిమానులు తరలి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎస్ నారాయణ ప్రసాద్ మహమ్మద్ ఖుద్దూస్, కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.


సభా వేదిక పట్ల పరిశీలనలో ఆలపాటి, మనోహర్

సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి

తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నూరిఫాతిమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ పార్టీని గెలిపిస్తాయని వైసిపి గుంటూరు తూర్పు నియోజకవర్గం అభ్యర్థి నూరిఫాతిమా తెలిపారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఆమె పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 14వ డివిజన్లో కబడ్డీ గూడెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. డివిజన్లోని ప్రజలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రచారంలో అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందని వారికి అందించేలా కృషి చేస్తామన్నారు. విద్య, వైద్యరంగాలకు సిఎం జగన్ అధిక ప్రాదాన్యత ఇస్తున్నారని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజక వర్గానికి చెందిన టిడిపి నాయకులు అట్లాస్ రహమతుల్లాతో పాటు 50 మంది కాంగ్రెస్, టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గుంటూరు బృందావన్ గార్డెన్స్ లోని రీజనల్ కో-ఆర్డినేటర్స్ కార్యాలయంలో వైసిపిలో చేరారు. రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, వైసిపి అభ్యర్థి నూరిఫాతిమా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అయోధ్యా రామిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ డబ్బు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన ఒక పక్క నీతి వ్యాఖ్యలు చెబుతానే మరో పక్క గుండా గిరి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ పెమ్మసాని మాటలు వింటుంటే గల్లా జయదేవ్ మాదిరిగానే ఆయన కూడా గెలిచినా ఓడినా గుంటూరు ఉండరని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో పెమ్మసాని లాంటి వ్యక్తుల ఆలోచన ధోరణి విచిత్రంగా ఉంటోందన్నారు. రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి తన కుమార్తె నూరిఫాతిమను గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. వైసిపి నగర అధ్యక్షులు మద్దాలి గిరి, నరసరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, గులాం రసూల్, వైసిపి నేతలు జియా ఉర్ రహమాన్, డా.వై షేక్, మద్దిరెడ్డి జగన్మోహన్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.


కబడ్డీగూడెంలో ఎన్నికల ప్రచారంలో నూరిఫాతిమా